# ఛానెల్

గది నిండా చీకటి...

''ప్లీజ్ సుధా..! మంచి అమ్మాయివి కదూ...?''

'కాను...'

''ఒక్కసారి...?''

''నో...''

''పెళ్లయి రెండేళ్లయింది... ఇప్పటిదాకా ఒక్కసారి కూడా నిన్ను అందుకు ఒప్పించలేక పోయాను...''

ఆ తర్వాత మాటలు వినిపించలేదా గదిలో...

ఫస్ట్‌నైట్ రోజు...

సిగ్గుపడుతూ గదిలో కొచ్చింది సుధ.

అయిదు నిముషాల తర్వాత...

తన నడుము పైన ఉన్న అతని చేతులు నెమ్మదిగా పైకి కదులుతుంటే సిగ్గుపడుతూ- అతడిని వారించే ప్రయత్నం చేసింది... కానీ అప్పటికే అతని చేతులు తమపని పూర్తి చేశాయి.

తనని వెనక్కి జార్చుతూ తనపైకి వంగుతున్న రాజుని ఆపుతూ చెప్పింది...

''లైట్ తీసెయ్యండి...''

''ఏం... సిగ్గా...''

అవునన్నట్టు తలూపింది.

''మనిద్దరి మధ్య సిగ్గెందుకు...'' అంటూ తన ప్రయత్నం కొనసాగించబోతుంటే ఆపింది.

''వద్దొద్దు.. ముందు లైట్ ఆఫ్ చేయండి... తరవాతే...''

''ఎందుకంత పట్టుపడుతున్నావ్...?'' చిరాగ్గా అడిగాడు.

''ఎందుకో నాకు అలా ఇష్టం ఉండదు.. అసలు నాకు జ్ఞానం వచ్చినప్పటి నుంచీ మా అమ్మ ముందు కూడా బట్టలు మార్చుకునే దాన్ని కాదు. అలా అలవాటయిపోయింది''

చిన్నగా నిట్టూరుస్తూ లేచి లైట్ ఆఫ్ చేశాడు రాజు.

☆☆☆

మొదట్లో కొత్త అయినా కొన్నాళ్లయితే అలవడుతుందనుకున్నాడు రాజు. కానీ పెళ్లయి రెండేళ్లయినా సుధలో 'ఆ' విషయంలో మార్పు లేదు... మిగతా అన్ని విషయాల్లో- తన మాట ఏదైనా బుద్ధిగా వినే సుధ ఆ ఒక్క విషయంలోనూ పట్టుపట్టడం చాలా ఆశ్చర్యంగా ఉంది.

ఒకవేళ ఆమె శరీరంలో ఏదైనా లోపం...

ఊహు... అనుకుంటూ తల అడ్డంగా ఊపాడు... చీకట్లో ఆమె శరీరం అణువణువూ తాకాడు తను... అలాంటిదేమి లేదు...

మరి తనెందుకు అలా ప్రవర్తిస్తోంది...?

ఆరోజు రాత్రి ఆ విషయం తేల్చుకోవాలని నిర్ణయించుకున్నాడు.

రాత్రి...

అతను తన పక్కన పడుకోబోతుంటే ఆపి చెప్పింది సుధ నవ్వుతూ-

''లైట్ ఆఫ్ చేయటం మర్చిపోయారీ వేళ..''

''మర్చిపోలేదు... కావాలనే... ఈవేళ లైటు వెలుతురులోనే మనం...''

''నాకిష్టం లేదన్నానా...?'' సీరియస్‌గా చెప్పింది...

''ఈరోజు మాత్రం నేను నీమాట వినట్లేదు...'' అన్నాడు మొండిగా...

''నో.. వద్దు...'' అంటున్న సుధ మాటలు వినిపించుకోకుండా రాజు అడ్వాన్స్ అవుతుంటే బలంగా తోసేసింది తనమీద నించి-

కోపంగా అరిచాడు రాజు...

''నాకు తెలుసు...నీకేదో స్కిన్ డిసీజ్ ఉంది.. అందుకే ఇలా చేస్తున్నావ్... లేపోతే- మొగుడి దగ్గర కూడా ఇంత సిగ్గుపడే వాళ్లుంటారా...?''

ఓ క్షణం అతనేమన్నాడో అర్థం కాలేదు... అర్థమయ్యాక ఎట్టి

# వెలుతురులోనే...

- ఇటూరి శ్రీనివాస్



బడ్డ మొహంతో చెప్పింది.

''ఛీ... నాకలాంటిదేం లేదు...''

''ఉంది... అందుకే నువ్ నన్ను వెలుతురులో చూడనియ్యట్లేదు...''

తోక తొక్కిన పాములా చర్రున లేచింది సుధ... రాజు ఆశ్చర్యంగా చూస్తుంటే తన ఒంటిపైన చీర, జాకెట్ అన్నీ ఒకోటీ తీయటం మొదలెట్టింది విసురుగా.

తన ఒంటిపై ఆఖరి ఆచ్ఛాదన కూడా తీసేసాకా అతని దగ్గరగా నడిచి కళ్లు మూసుకుని చెప్పింది.

''చూసుకో... దీనికోసమేగా నువ్వింత గొడవ చేస్తున్నది...''

నోట మాట రాక తెల్లబోయి చూస్తున్నాడు రాజు...

పచ్చగా మెరుస్తున్న శరీరం... ఎక్కడా చిన్న మచ్చ కూడా

లేదు... ట్యూబ్‌లైట్ వెలుగులో మతి పోగొడుతున్న ఆమె నగ్న శరీరాన్ని కన్నార్పకుండా చూస్తున్న అతను ఏడుస్తున్న శబ్దం విని ఉలిక్కిపడ్డాడు.

''వెలుతుర్లో నాకిష్టం లేదంటే అంత హీనంగా ఆలోచిస్తావా..? ఛీ...'' అంటూ పెద్దగా ఏడుస్తూ మంచంపైన పడిపోయింది..

ఆమె హర్ట్ అయినట్టు గ్రహించాడు...

నెమ్మదిగా దగ్గరకు నడిచి, ''సుధా.. అయాం సారీ...'' అంటూ మీదచెయ్యి వెయ్యబోతుంటే, బోర్లా పడుకుని ఉన్న తను ఒక్కసారిగా వెల్లకిలా తిరుగుతూ అతన్ని తనపైకి లాక్కుని ఉక్రోషంగా అరిచింది ఏడుస్తూనే...

''దా... నీ పని చూసుకో... వెలుతురులో అలా చేయటమేగా నీక్కావలసింది...''


ఆమె చేతుల్ని విడిపించుకుని లేచి లైట్ ఆఫ్ చేసాకా మళ్లీ ఆమె దగ్గరికి చేరుతూ చెప్పాడు.

''సుధా.. నన్ను క్షమించు... నువ్ నా మాట వినట్లేదని ఉక్రోషంతో అలా అనేసాను- అనుకోకుండా.. నువ్ ఇంత హర్ట్ అవుతావనుకోలేదు... రియల్లీ అయాం సారీ...''

☆☆☆

## చిట్టెలుకే హీరో!

ఎలుకే ప్రధాన పాత్రగా ఓ పుస్తకం వచ్చింది. దాని పేరు 'స్టువార్ట్ లిటిల్.' లక్షలాది కాపీలు అమ్ముడు పోయిన ఈ పుస్తకానికి ఇ.బి.వైట్ రచయిత. అంతర్జాతీయ ఖ్యాతి ఉంది ఆయనకు. కొలంబియన్ పిక్చర్స్ సాటిలేని కంప్యూటర్ గ్రాఫిక్స్‌తో యానిమేషన్ చేసి మరీ సృష్టించిందీ చిత్రాన్ని. దీనికి 'మనోజ్ శ్యాములన్' స్క్రిప్ట్ అందించడంలో పాలు పంచుకున్నాడు. ఈ సినిమాలో ఎనిమిది మంది విలన్లు. సారీ పిల్లులు ఉన్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు అయినా, ఇప్పటికే డాలర్లు కురిపించింది అమెరికాలో. ఇండియాలో త్వరలో విడుదల కానున్న ఈ సినిమా ఎన్ని కోట్లు వసూలు చేస్తుందో చూడాలి!



''మిగతా విషయంలో తనతో నాకేం ఇబ్బంది లేదు... నిజానికి సెక్స్‌లో కూడా తను చాలా ఫ్రీగా ఉంటుంది... కానీ ఆ ఒక్క విషయంలోనే ఎందుకో పట్టుబడుతుంది...''

చిన్నగా తల పంకించాడు. రాజు చిన్ననాటి స్నేహితుడైన ఆ సైకియాట్రిస్టు...

''కొంత మంది ఆడవాళ్లలో ఈ రకమైన ఫోబియో ఉంటుంది ... తమని ఎవరూ నగ్నంగా చూడటానికి ఇష్టపడరు వాళ్లు... బహుశా చిన్నప్పుడు చూసిన, విన్న ఏదైనా సంఘటన వల్ల వాళ్లకి తెలియకుండానే వాళ్లలో మానసికంగా ఇలాంటి ఫీలింగ్ పెరిగి ఉండచ్చు...

''అయితే వాళ్లలో ఈ ఫీలింగ్‌ని పోయేలా చేసే మార్గం లేదంటావా...?''

చిన్నగా నవ్వి చెప్పాడతను...

''నీకు ఖచ్చితంగా యువ్ ఆర్ నో ఆన్సర్ కావాలంటే నా సమాధానం 'నో'... నెమ్మదిగా కన్విన్స్ చేస్తూ ప్రయత్నిస్తే కొంత టైమ్ తర్వాత ఉపయోగం ఉండచ్చు.

అయితే ఆ టైమ్ కొన్ని నెలలు అవచ్చు. కొన్ని సంవత్సరాలు కూడా అవ్వచ్చు..

రాజు మొహంలో నిరుత్సాహం గమనించి చెప్పాడు మళ్లీ...

''అయితే ఒక విషయం... సాధారణంగా ఇలాంటి వాళ్లు తమలో ఉన్న ఫోబియా తీవ్రతని మించేంతగా ఆపోజిట్ ఎఫెక్ట్ చూపే సంఘటన ఏదైనా ఎదురైతే ఆటోమేటిక్‌గా అందులోంచి బయటపడతారు.

''.....''

తను చెప్పింది రాజుకి అర్థం కాలేదని తెలిసి నవ్వుతూ ముందుకు వంగి చెప్పాడతను.

☆☆☆

''ఏంటి రాజా.. ఎన్నిసార్లడిగినా ఆఫీసులో సెలవ్ దొరకదనే నువ్ నేను అడక్కుండానే సెలవ్ పెట్టి నాగార్జునసాగర్ తీసుకురావటం... ఈ స్పెషల్ సూట్‌లో మనం ఇలా... అయ్ డోంట్ బిలీవిట్...'' చెప్పింది సుధ సంతోషంగా అతన్ని అల్లుకుపోతూ...

''కబుర్లతో టైమ్ వృథా చేయద్దు'' అంటూ అతను పైకి లేస్తుంటే కరెంట్ పోయింది.

''కాగల కార్యం గంధర్వులు తీర్చడం అంటే ఇదేనేమో....?'' అంటూ అతను....

తన నైటీ తన శరీరం నించి దూరమవటం తెలుస్తూనే ఉంది సుధకి...

తన పక్కకి చేరిన రాజు ఒంటిపైన కూడా బట్టలేమీ లేనట్టు గ్రహించింది... అతని వెచ్చని పెదాల స్పర్శ తగలగానే ఆగలేక అమాంతం అతన్ని చుట్టేస్తూ తనకేసి గట్టిగా లాక్కుంది... ఆమె మెడ కింద వంపులో ఉన్న అతను నెమ్మదిగా కిందకి జారాడు. ఆ తర్వాత అతనేం చేసేది ఆమెకు తెలుసు... అందుకే సిగ్గుతో కళ్లు మూసుకుంది.

''టక్... టక్... టక్...''

ఎవరో తలుపు కొడుతున్న శబ్దం విని కళ్లు తెరిచింది.

రాజు అది పట్టించుకోకుండా...

మళ్లీ కొట్టారు తలుపెవరో...

దగ్గరగా ముడుచుకుంటూ అతన్ని ఆపి చెప్పింది...

''రాజూ... ఎవరో తలుపు కొడుతున్నారు...''

''ఈ టైములో ఎవరో...?'' చిరాగ్గా అంటూ నెమ్మదిగా మంచం దిగాడు.

''టార్చ్ ఎక్కడ..?''

''సూట్‌కేస్‌లోనే ఉంది...'' అంది సుధ పైకిలేస్తూ...

చీకట్లో తడుముకుంటూ నడిచి సూట్‌కేస్ తెరచి టార్చ్‌లైటు బయటకి తీసి ఆన్ చెయ్యగానే...

చిన్నగా అరుస్తూ పక్కనున్న బ్లాంకెట్ ఒంటిపైకి లాక్కుంది సుధ...

మంచం కింద పడి ఉన్న తన లుంగీ తీసి కట్టుకుంటూ బయటికి నడచారు.

డోర్ తీసిన శబ్దం...

రాజు ఏదో మాట్లాడటం వినపడింది.

మళ్లీ డోర్ మూసిన శబ్దం...

ఆ తర్వాత రాజు నెమ్మదిగా లోపలికొస్తున్న అడుగుల చప్పుడు ...

గది బయటే టార్చ్ ఆఫ్ చేసాడతను..

''ఎవరూ?'' అడిగింది సుధ, చీకట్లో అతని అలికిడి మంచం పైన తెలియగానే తన ఒంటిపైనున్న బ్లాంకెట్ తీసేస్తూ...

జవాబు చెప్పకుండా ఆమెపైన పడ్డాడు...

ఆ అదుటికి ఒక్కసారిగా వెనక్కి పడిన సుధ అతను జవాబు చెప్పే మూడ్‌లో లేనట్టు గ్రహించింది ... ''అంత తొందరా'' అంటూ విసుక్కుంటూ అతన్ని చుట్టేసింది...

☆☆☆

హఠాత్తుగా అతను...

చిన్నగా అరిచింది సుధ...

''మైగాడ్.. అంత గట్టిగానా కొరికేది...? చర్మం ఊడివచ్చేలా ...!'' అంటూ ఆపబోయింది.

ఆగే ఉద్దేశం లేదతనికి.

తన ఒంటిపైన అతని చేతులు ఎక్కడ కదులుతున్నాయో గ్రహించి ఆశ్చర్యంగా చెప్పింది..

''ఏంటిది కొత్తగా...? ఇదివరకెప్పుడూ ఇలా ప్రవర్తించలేదు నువ్...''

ఏమీ మాట్లాడకుండా తన పనిలో మునిగిపోయాడతను...

పైనించి కిందదాక తన శరీరంలో అక్కడా ఇక్కడా అని చూడకుండా ప్రతిభాగాన్ని తన బలమైన చేతులకి గట్టిగా నొక్కుతూ నలిపేస్తుంటే, కసిగా కొరికేస్తుంటే తట్టుకోలేక బాధతో అరుస్తూ..


# AIDS

## ఎయిడ్స్ వ్యాధికి సంపూర్ణమైన చికిత్స ఉంది

**"Immuno Force PR" సాధిస్తున్న ఫలితాలు అద్భుతం**

**"Immuno Force PR" నే ఎందుకు వాడాలి ?**

"Immuno Force PR" ఎయిడ్స్‌ను నయం చేయడమే కాకుండా Side Effects లేకుండా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించగలదు కాబట్టి.

డాక్టర్ కె. యస్. యస్. ప్రసాద్ రెడ్డి గారు తన 18 ఏళ్ళ నిర్విరామకృషితో, పట్టుదలతో హెచ్. ఐ. వి. ని కలిగిన 500 మంది పేషంట్స్‌కు చికిత్స చేసి, భయభ్రాంతులు కలుగ చేస్తున్న ఎయిడ్స్ నుండి వారిని మెల్లమెల్లగా సుఖజీవనం వైపుకు తోడ్పడుచున్నారు.

డాక్టర్ కె. యస్. యస్. ప్రసాద్ రెడ్డి గారి అద్భుత సృష్టి అయిన "Immuno Force PR" ను వాడిన ప్రతి ఎయిడ్స్ పేషంట్ ఈ రోజు ఎంతో ఆనందంగా తన దైనందిన కార్యక్రమాలు చేసుకుంటున్నారు. కావున ఎయిడ్స్ కలిగిన పేషంట్‌ను దూరం చేయకుండా ప్రేమతో "Immuno Force PR" అతనికి అందేటట్టు చేయండి. వారికి తిరిగి ఆరోగ్యవంతమైన సంపూర్ణ జీవితాన్ని ప్రసాదించండి.

**ముఖ్య గమనిక:** ఎయిడ్స్ వ్యాధి బారి నుండి మిమ్ములను మీరు రక్షించుకోండి. ఎయిడ్స్ వ్యాధి నిరోధక మందు "Immuno Force PR" (Preventive Medicine) నే వాడండి. ఎయిడ్స్ నిరోధక మందు వెల రూ. 150/-

**Address : IMMUNO REMEDIES,** *Door No.846, 11 Banjara Avenue, Beside Baskara Palace Hotel, Road No.1, Banjara Hills, Hyderabad - 500 034*

పై చిరునామాకు డి.డి. పంపి కొరియర్ ద్వారా మందును పొందవచ్చును.

**Phone : 040 - 3311803**

**కోర్సు 90 రోజులకు ఫీజు రూ. 6,000/-**



''రాజూ... ఏమయింది నీకీవేళ ...?'' అంటున్న సుధని పట్టించుకోకుండా అతను...

అదిరిపడింది అతనేం చేసాడో అర్థమై...

''నో... రాజూ... వద్దు... వద్దలా... నాకు అసహ్యం...'' అంటున్న ఆమెని లేవకుండా గట్టిగా అదిమిపెట్టి...

''ఛీ ...'' అంటూ అతన్ని తనమీంచి తోసేసి పైకిలేస్తూ కోపంగా అరిచింది.. ''నీకేమయిందసలు.. దెయ్యంపట్టిందా...?''

రోజూ ఆ సమయంలో ఎంతో సున్నితంగా ఉండే రాజు ఆ రోజు అంత మోటుగా రాక్షసుడిలా ప్రవర్తించటం సహించలేకపోతోంది.

అతను మాత్రం ఇవేమీ పట్టించుకోవట్లేదు.

అప్పుడు తట్టిందా విషయం... అంతే... షాక్ కొట్టినట్టయింది సుధకి... గరుగ్గా తగులుతూ.. గడ్డం...

రాజు అరగంట క్రితం క్లీన్ షేవ్ చేసుకున్నాడు...

''అంటే.. అంటే... మైగాడ్ ఇతను రాజు కాదా... మరి... మరి...? నో...!''

శరీరంలో ఉన్న భయంతో చేతుల్లోకి తెచ్చుకుని ఉన్నపళంగా అతన్ని తననుంచి బలంగా తోసేస్తూ పైకిలేస్తూ అరిచింది.

''నువ్ రాజువి కాదా... ఎవరు నువ్.. చెప్పు..?''

అతను మంచం దిగి గబగబా పరిగెడుతున్న అడుగుల శబ్దం వినపడింది...

బయట తలుపు డోర్ తీసిన చప్పుడు..

''రాజూ... రాజూ...'' గట్టిగా అరిచింది... జవాబు లేదు...

''వాడు... రాజునేమైనా చేసాడా...?... ఆ ఊహే భరించలేక పోయింది...

'రాజూ...' అంటూ మళ్లీ అరుస్తుంటే వచ్చింది కరెంట్.

తన ఒంటిపైన బట్టలు లేని సంగతి పట్టించుకోకుండా బయట గదిలోకి పరిగెత్తిన సుధ కెవ్వున అరిచింది..

సోఫాలో స్పృహ లేకుండా పడి వున్న రాజు... తలపై రక్తం...

పావుగంట తర్వాత...

తలకి సుధ కట్టిన కట్టు తడుముకుంటూ బాధగా కళ్లు తెరిచాడు రాజు.

'తలుపు తీయగానే నన్నెవరో గట్టిగా తలపైన కొట్టారు... ఆ తరవాతేం జరిగిందో నాకు తెలీదు... అసలింతకీ ఏమయింది...?'

''రాజూ..!'' అంటూ అతన్ని అల్లుకుపోతూ బావురు మంది సుధ.

☆☆☆

నాలుగైదు రోజులదాకా మళ్లీ మామూలు మనిషి అవలేకపోయింది సుధ...

ఆ రాత్రి...

సుధని తన కౌగిట్లోకి తీసుకుంటూ చెప్పాడు...

''ఎన్నాళ్లని అది తలంచుకుని బాధ పడతావ్...? అదో పీడ కలగా మర్చిపో..'' అతని కౌగిట్లోంచి తలపైకెత్తింది...

''అది కాదు రాజూ.. అతను నువ్ కాదనే సంగతి తెలుసుకోవటం ఓ క్షణం లేటయి ఉంటే ఏం జరిగేదో తలచుకుంటేనే చచ్చిపోవాలనిపిస్తోంది...''

''డోంట్ బీ సిల్లీ... ఇప్పుడేం జరగలేదుగా... ఫర్గెటిట్...'' అంటూ తన కౌగిలిలోని ఆమెని కిందకి జార్చి... లైట్ ఆఫ్ చేసి తనపైకి వంగుతుంటే...

'నో'... అరిచింది సుధ.

'ఏమయింది..?' ఆశ్చర్యంగా అడుగుతున్న రాజుని చూసి చెప్పింది...

''లైట్.. లైట్ ఆఫ్ చేయకు... వేసే ఉంచు...''

''అదేంటి... నీకు.. వెలుతురులో ఇష్టం ఉండదుగా..?''

''కాదు... చీకట్లో నాకెందుకో భయమేస్తోంది... అదే గుర్తు వస్తోంది.. అందుకే లైట్ వేసి ఉంచా...''

''అంటే మనం వెలుతురులోనే...''

'అవును'.. అంది సిగ్గుపడుతూ-

తన భార్య అందాన్ని చీకట్లో చేతులతో తడమకుండా, వెలుతురులో తన కళ్లతో మొదటిసారి తనివితీరా చూసాడు రాజు ఆరోజు తనివితీరా...

☆☆☆

'థ్యాంక్స్‌రా... నీ అయిడియా క్లిక్ అయింది... నువ్ చెప్పినట్టే వాచ్‌మెన్‌కి డబ్బిచ్చి కరెంట్ ఆఫ్ చేసి మళ్లీ పావుగంట తర్వాత వచ్చే ఏర్పాటు చేసాను. ఈలోపు నేను పెట్టుడు గడ్డంతో కాసేపు నాటకం ఆడాను... ఇప్పుడు తను రోజూ రాత్రి లైట్ ఆర్పమనట్లేదు...''

సంతోషంతో చెప్పాడు రాజు, తన ఫ్రెండ్ అయిన సైక్రియాట్రిస్ట్‌తో...